

Voice of Jagadguru
advaitam paramanandam
an e-magazine on advaita



# Jagadguru Vani అనుగ్రహ భాషణం  సరైన మార్గంలో నడవండి

## Stay in the Right Path



భగవాన్ శ్రీకృష్ణ పరమాత్మ గీతలో ఏమన్నారంటే :

**యద్యదాచరతి శ్రేష్ఠస్తత్తదేవేతరో జనః |**

**స యత్ప్రమాణం కురుతే లోకస్తదనువర్తతే ||**

అంటే, ఇతరులకు సరైన మార్గాన్ని చూపించగల సామర్థ్యం ఉన్నవారిని ప్రజలు అనుసరిస్తారు. శ్రేష్ఠులు ఏది ఆచరిస్తారో, దానినే సామాన్య జనులు కూడా ఆచరిస్తారు. అందువల్ల, ఉన్నత స్థానాల్లో ఉన్నవారు ఎల్లప్పుడూ ధర్మ మార్గంలోనే నడవాలి. వారు కొంచెం తడబడితే, అది ఇతరులను కూడా బాగా ప్రభావితం చేస్తుంది.

కాళిదాసు మహాకవి విరచిత  రఘువంశ మహా కావ్యంలో, దిలీప చక్రవర్తి 99 అశ్వమేధ యాగాలను  పూర్తి చేశాడు. వందో యజ్ఞం ప్రారంభమవుతున్నది.

అది పూర్తయిన తర్వాత, అతను ఇంద్ర పదవిని పొందగలడు. కానీ దేవేంద్రునికి అది ఇష్టం లేదు, అందుకని యాగాశ్వమును బంధించినాడు.

ఈ సమయంలో, దిలీప చక్రవర్తి కుమారుడైన యువరాజు రఘు మహారాజు, దేవేంద్రునితో ఇలా అంటాడు...

**పథః శ్రుతేర్దర్శయితార ఈశ్వరా మలీమసామాదదతే న పద్ధతిం ||**

"శ్రేష్ఠులు ఇతరులకు సరైన మార్గాన్ని చూపించవలసి ఉంటుంది, తమంతటఠ తాము తప్పుడు పనులకు పాల్పడరు. వారు అలా చేయగలరా?"

కాబట్టి, ఎవరైనా ఏ స్థానంలో ఉన్నా, ధార్మిక మార్గాన్ని అనుసరించాలి. మరోవైపు, దానిని పాటించక, తనను ఎవరూ ప్రశ్నించరని భావించి తప్పుడు పనులు చేసిన వారిని ఎవ్వరూ  క్షమించరు, గౌరవించరు.

ప్రతి ఒక్కరూ ఈ సత్యాన్ని గ్రహించి, హోదాతో, స్థాయి తో  సంబంధం లేకుండా సన్మార్గంలో నడుస్తూ శ్రేయస్సును పొందండి.

**జగద్గురు శంకరాచార్య పరమ పూజ్యశ్రీ మహాసన్నిధానం శ్రీ శ్రీ  భారతీతీర్థ మహాస్వామి**
**శ్రీ జగద్గురు శంకరాచార్య మహా సంస్థానం, దక్షిణామ్నాయ శ్రీ శృంగేరి శారదాపీఠం, శృంగేరి.**

We submit our efforts at the Lotus feet of Jagadguru Śankarācārya His Holiness Mahāsannidhānam Śrī Śrī Śrī Bhāratī Tīrtha Mahāswāmiji and Jagadguru Śankarācārya His Holiness Sannidhānam Śrī Śrī Śrī Vidhuśekhara Bhāratī Mahāswāmiji

## నమామి భగవత్పాదం

### CHAPTER 15. శంకరులవారు ఆర్యాంబకు వరమునిచ్చుట




ఈ సమయంలో ఆచార్యులవారు తన తల్లి చివరి రోజుల్లో ఉందని తెలుసుకుని తన శిష్యులకు తెలియజేశారు. శ్రీ శంకరాచార్యుల వారు గొప్ప సిద్ధుడు కావడంతో, వెంటనే కాలడికి చేరుకున్నారు. తన తల్లి బలహీన స్థితిని చూసి ఆమెకు నమస్కరించాడు. ఆర్యాంబ అతన్ని చూడగానే దుఃఖం నుండి విముక్తి పొందింది. సన్యాసి అయినప్పటికీ, వైరాగ్యానికి పేరుగాంచినప్పటికీ, అతను తన తల్లిని చూసి హృదయం దయతో నిండిపోయినది. పరమాత్మ జ్ఞానం గురించి ఆర్యాంబ అభ్యర్థన మేరకు, శ్రీ శంకరులు ఆమెకు నిరాకార బ్రహ్మం గురించి బోధించడం ప్రారంభించారు, అయితే ఆమె దానిని గ్రహించలేకపోయింది. అప్పుడు శివునిపై ఒక స్తుతిని పఠించాడు, అది త్రిశూలాలు మరియు ఇతర ఆయుధాలతో శివుని దూతలను తీసుకువచ్చింది. తల్లి భయపడింది. అప్పుడు విష్ణువుపై ఒక స్తుతిని పఠించాడు, దానిని విన్న ఆమెలో స్వచ్ఛమైన చైతన్యం యొక్క ప్రకాశవంతమైన రూపాన్ని చూసింది. ఆర్యాంబ తన మనస్సును భగవంతునిలో లీనం చేస్తూ తన మర్త్య శరీరాన్ని విడిచిపెట్టింది.

ఆచార్యులవారు దహన సంస్కారానికి సహాయం చేయమని తన పొరుగువారిని మరియు పూర్వపు బంధువులను పిలిచినప్పుడు, వారు అతనిని ఇలా దూషించారు, 'ఓ సన్యాసి, ఇలాంటి కర్మలు చేయడానికి నీకు ఏమి హక్కు ఉంది?'అని. వారు మొండిగా నిలబడి, శరీరాన్ని దహనం చేయడానికి నిప్పు ఇవ్వడానికి కూడా వారు నిరాకరించారు. వారి వైఖరిని పట్టించుకోకుండా, ఆచార్యులవారు తన కుడి చేతి నుండి స్వయంగా నిప్పును ఉత్పత్తి చేసి దహన సంస్కారాన్ని పూర్తి చేశారు. అప్పుడు ఆ ప్రాంత ప్రజలను శపించాడు, ఇలా 'మీరు వేదాలు చదవడానికి అసమర్థులుగా అవ్వండి! భిక్ష కోసం ఏ సన్యాసి మీ స్థలాన్ని సందర్శించకూడదు! మీ స్వంత ఇంటి ఆవరణలలో మీ శవాలను దహనం చేసుకోండి!'...అని. ఆచార్యులవారు తన తల్లికి వైకుంఠం యొక్క శాశ్వత స్థితిని ప్రసాదించిన తరువాత, అతను తన ఏకత్వ సిద్ధాంతాన్ని (అద్వైత సిద్ధాంతమును) వ్యాప్తి చేస్తూ అనేక ప్రదేశాలలో పర్యటించాడు.
తెలుగు అనువాదము : శ్రీ భాస్కరానంద నాథ

"Namami Bhagavatpadam' - Source: Sri Madhaviya Shankara Digvijayam by Sri Vidyaranya

Our mail ID : info@voiceofjagadguru.com

## ||आत्मबोध:|| ||ātmabodha:|| తెలుగు అనువాదము - శ్రీ భాస్కరానంద నాథ

**स्थाणौ पुरुषवद्भ्रान्त्या कृता ब्रह्मणि जीवता ।**
**जीवस्य तात्त्विके रूपे तस्मिन्दृष्टे निवर्तते ॥ ४५ ॥**

**స్థాణౌ పురుషవద్భ్రాంత్యా కృతా బ్రహ్మణి జీవతా .**
**జీవస్య తాత్త్వికే రూపే తస్మిందృష్టే నివర్తతే .. 45 ..**

అజ్ఞానం వలన బ్రహ్మ 'జీవుడు'గా కనిపిస్తాడు, ఒక దూలం దెయ్యంగా కనిపించినట్లు. 'జీవుడు' యొక్క నిజ స్వరూపం బ్రహ్మముగా తెలుసుకున్నప్పుడు జీవ భావం నశిస్తుంది.



**तत्त्वस्वरूपानुभवा-दुत्पन्नं ज्ञानमञ्जसा ।**
**अहं ममेति चाज्ञानं बाधते दिग्भ्रमादिवत् ॥ ४६ ॥**

**తత్త్వస్వరూపానుభవా-దుత్పన్నం జ్ఞానమంజసా .**
**అహం మమేతి చాజ్ఞానం బాధతే దిగ్భ్రమాదివత్ .. 46 ..**

'నేను' మరియు 'నాది' అనే భావనలతో కూడిన అజ్ఞానం, ఆత్మ యొక్క నిజ స్వరూపం యొక్క జ్ఞానం ద్వారా నాశనం అవుతుంది, సరైన సమాచారం, దిక్కుల గురించి తప్పుడు అభిప్రాయాన్ని తొలగించినట్లు.

(Jagadguru shankaracharya His Holiness Sri Mahasannidhanam Sri Bharati tirtha Mahaswamigal’s Tirunelveli: April 19-29, 2012 Vijaya Yatra).

**सम्यक् विज्ञानवान् योगी स्वात्मन्येवाखिलं जगत् । एकं च सर्वमात्मान-मीक्षते ज्ञानचक्षुषा ॥ ४७ ॥**
**సమ్యక్ విజ్ఞానవాన్ యోగీ స్వాత్మన్యేవాఖిలం జగత్ . ఏకం చ సర్వమాత్మాన-మీక్షతే జ్ఞానచక్షుషా .. 47 ..**

పరిపూర్ణ జ్ఞానోదయం పొందిన యోగి తన "జ్ఞాన నేత్రం" (జ్ఞాన చక్షుస్సు) ద్వారా తన లో తాను (ఆత్మలో) మొత్తం విశ్వాన్ని చూస్తాడు, మరియు అది అంతయూ తానే అయినట్లు భావిస్తాడు. ప్రతిదీ తన సొంత ఆత్మగా భావిస్తాడు, మరొకటి కాదు.

(Will Continue…)

Our mail ID : info@voiceofjagadguru.com

## Aparokṣānubhūtī అపరోక్షానుభూతి

**चैतन्यस्यैकरूपत्वाद्भेदो युक्तो न कर्हिचित् ।**
**जीवत्वं च मृषा ज्ञेयं रज्ज्वां सर्पग्रहो यथा ॥ ४३॥**

**చైతన్యస్యైకరూపత్వాద్భేదో యుక్తో న కర్హిచిత్ .**
**జీవత్వం చ మృషా జ్ఞేయం రజ్జ్వాం సర్పగ్రహో యథా .. 43..**

చైతన్యంలో ఎటువంటి విభజన ఎప్పుడూ ఉండదు, ఎందుకంటే అది ఎల్లప్పుడూ ఒకటే. తాడులో పాము యొక్క భ్రమ వలె, జీవుని యొక్క వ్యక్తిత్వం కూడా అబద్ధమని తెలుసుకోవాలి.



The Sringeri Jagadgurus arrived at Kanhangad on June 27, 2017. Devotees welcomed the Jagadgurus, gracing Kanhangad for the first time, with great fervour.

**रज्ज्वज्ञानात्क्षणेनैव यद्वद्रज्जुर्हि सर्पिणी ।**
**भाति तद्वच्चितिः साक्षाद्विश्वाकारेण केवला ॥ ४४॥**

**రజ్జ్వజ్ఞానాత్క్షణేనైవ యద్వద్రజ్జుర్హి సర్పిణీ .**
**భాతి తద్వచ్చితిః సాక్షాద్విశ్వాకారేణ కేవలా .. 44..**

తాడు యొక్క నిజ స్వరూపం తెలియకపోవడం వల్ల తాడు ఒక క్షణంలో పాముగా కనిపించినట్లు, స్వచ్ఛమైన చైతన్యం కూడా ఎటువంటి మార్పు లేకుండా దృగ్విషయ విశ్వ రూపంలో కనిపిస్తుంది.

(Will Continue..)

తెలుగు అనువాదము - శ్రీ భాస్కరానంద నాథ

Our mail ID : info@voiceofjagadguru.com

## శృంగేరి లేఖలు (Letters of Sringeri)

**Source: Multifaceted of a Jeevan Mukta**

శ్రీ గురు చరణుల వారి ఆశీస్సులతో ......

చెన్నైలో నివసిస్తున్న ఒక జంట జ్యేష్ఠ మహా సన్నిధానం వారి యొక్క భక్తులు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న ఆమె మారుమూల గ్రామానికి బదిలీ అయ్యింది. భర్త చెన్నైని విడిచిపెట్టే స్థితిలో లేడు. ఈ జంట ఇలా మూడు సంవత్సరాలు ఈ పరీక్షను ఎదుర్కోవలసి వచ్చింది. ఈలోగా, భర్తకు అధిక జ్వరం వచ్చింది. నిర్లక్ష్యం కారణంగా తీవ్రమైన అనారోగ్యానికి గురి అయ్యి, అది హెపటైటిస్‌లోకి దారితీసింది, అతని కంటి చూపు మరియు మూత్రపిండాలు ప్రభావితమయ్యాయి. ఇది విన్న ఆమె అతన్ని ఆసుపత్రిలో చేర్పించింది మరియు ఆచార్యుల దయతో, అతను కోలుకొని తిరిగి తన పనిని ప్రారంభించాడు.



దురదృష్టవశాత్తు కొన్నిరోజుల తరువాత మునుపటి కంటే తీవ్రమైన నొప్పి వచ్చినది, జబ్బు తిరగపెట్టినది. కొంతకాలంగా అతని నుండి ఎలాంటి సమాచారము రాలేదు. చెన్నైకి వెళ్ళి తన భర్త లేడని తెలిసి నిశ్చేష్టురాలైనది ఆమె. పరిపూర్ణమైన విశ్వాసముతో, ఆమె శ్రీ గురు చరణులను ప్రార్థించింది. చివరగా ఆమె అతన్ని చాలా హీనమైన ఆరోగ్య స్థితిలో స్నేహితుడి ఇంట్లో కనుగొన్నది. అతన్ని అత్యవసరముగా ఇంటెన్సివ్ మెడికల్ కేర్ యూనిట్ లో చేర్పించాలని వైద్యులు ఆమెకు సూచించారు. ఆమె ఆచార్యులకు లేఖ రాసి వారి ఆశీర్వాదమును కోరినది.

మరుసటి రోజు ప్రభుత్వ సెలవు దినం కావడం చేత అతనిని వెల్లూరులోని ఆసుపత్రి లో చేర్పించడానికి టాక్సీలు అందుబాటులో లేవు. తన భర్త బస్సు ప్రయాణం యొక్క ఒత్తిడిని తట్టుకోలేక పోయినా, పరిస్థితి ఆమెను అలా బలవంతం చేసింది. అతను ప్రయాణమంతా కష్టపడ్డాడు, కనీసం బస్సులో హ్యాండిల్ కూడా పట్టుకోలేకపోయాడు. ఆమె ఆచార్యులను ప్రార్థించడం తప్ప ఏమీ చేయలేకపోయింది.

అకస్మాత్తుగా ఆమె భర్త కనిపించలేదు, ఆ మహిళ పిచ్చిగా తన భర్త కోసం వెతుకుతూ వుండగా , తమకు దగ్గర్లో కూర్చున్న ఓ జిప్సీ (సంచార జాతి) ఒడిలో అతను కనిపించినాడు. జిప్సీ యొక్క అపరిశుభ్రత ను చూసి ఆమె మొదట భయపడినది. పేను లాంటి పురుగు అతని ఒళ్ళంతా ప్రాకినట్లుగా వున్నది. కానీ ఆమె భర్త మటుకు చాలా హాయిగా జిప్సీ ఒడిలో కూర్చొని వున్నాడు, జిప్సీ చేతులు అతనిని గట్టిగా పట్టుకొని వున్నాయి. ఇది చూసి తన భర్తకు ఇంకొక ఇన్ఫెక్షన్ రాకూడదని ఆ మహిళ చాలా ఆందోళన చెందింది.

చివరకు, బస్సు ఆసుపత్రి దగ్గర ఆగింది. ఆమె తన భర్తతో కలిసి బస్సులోంచి దిగింది, కాని ఆసుపత్రికి వెళ్ళే మార్గం తెలియదు. జిప్సీ కూడా అదే స్టాప్‌లో దిగి రిక్షాను పిలిచి జబ్బుపడిన వ్యక్తిని ఎత్తి సీటులో కూర్చోబెట్టినది. ఆమె తన భర్త పక్కన కూర్చుంది. జిప్సీ కూడా వాహనంలోకి ఎక్కి వారి పాదాల వద్ద కూర్చుని అందరూ ఆసుపత్రికి చేరుకున్నారు.

"ఈ వ్యక్తిని చేర్చుకోండి స్వామి!" అని జిప్సీ డ్యూటీ డాక్టర్ ను ఆదేశించింది. అప్పటి వరకు డ్యూటీ డాక్టర్ చాలా మందికి ప్రవేశాన్ని నిరాకరించారు, కానీ అదేమిటో జిప్సీ మాటకు లోబడి ఆమెకు అడ్మిషన్ స్లిప్ (అనుమతి పత్రాన్ని) ఇచ్చినాడు. తరువాత ఆ మహిళ జిప్సీ కోసం వెనక్కు తిరిగింది, కానీ అతను అక్కడ లేడు!

రోగి యొక్క పరిస్థితి తీవ్రముగా వున్నదని కావున శ్రద్ధతో రాత్రంతా జాగ్రత్తగా ఉండాలని ఆమెను ఆదేశించినారు డాక్టర్లు. మరుసటి రోజు, వ్యాధి అధ్వాన్నంగా మారింది. అతను తరచూ స్పృహ కోల్పోతున్నాడు, ఎవ్వరినీ గుర్తించలేక పోతున్నాడు, మరియు ఏదీ గుర్తుకు రావడం లేదు. అతని పరిస్థితి పూర్తిగా దెబ్బతిన్నది. మరుసటి రోజు ఉదయం వరకు వైద్యులు ఏమీ చెప్పడానికి ఇష్టపడలేదు. ఆ మహిళ పూర్తిగా నిస్సహాయ స్థితిలో ఉన్నది మరియు ఆమె తన మనస్సును ఆచార్యుల వారి వైపు మళ్లించింది, ప్రార్థన చేయసాగినది.

ఊహించని విధంగా శృంగేరి నుండి ఎవరో వచ్చి కుంకుమ ప్రసాదం ఆమెకు ఇచ్చారు. ఆమె ఇప్పుడు తిరిగి కాస్త ఉపశమనం, ఆశను పొంది కుంకుమను తన భర్త నుదిటిపై వేసి ప్రసాదం అతని దిండు కింద ఉంచింది. ఉద్రిక్తత మరియు అలసట చేత ఆమె నిద్రలోకి జారుకుంది.

అకస్మాత్తుగా, తన భర్త తనతో మాట్లాడుతున్న శబ్దానికి ఆమె మేల్కొంది. 'లోపలికి వచ్చిన ఆవిడను చూశావా? ఆమె ఎవరు?' అని భర్త అడిగాడు. భార్య పూర్తిగా కలవరపడి “ఆవిడా?” అని ప్రశ్నార్థకముగా అడిగింది.

'అవును' అని ఆమె భర్త బదులిచ్చారు. 'కాషాయ రంగు చీర ధరించిన యువతి ఒక వృద్ధ మహిళతో పాటు వచ్చింది. ఆమె నా నుదిటిపై కుంకుమ రాసింది మరియు వృద్ధ మహిళ నన్ను లేచి కూర్చోమని చెప్పినది. వెంటనే, నాకు కూర్చునే బలం వచ్చింది'...అని చెబుతూ పోసాగినాడు భర్త.

'నిన్నటి దాకా దాదాపు కోమాలో ఉన్న ఈ మనిషి, ఇలా ఎలా మాట్లాడగలుగుతున్నాడు? అని భార్య ఆశ్చర్యపోతున్నది ఒక ప్రక్క. ఆ వ్యక్తి కొనసాగించాడు,... 'ఎవరు వచ్చారో తెలుసా నీకు? అది మరెవరో కాదు శారదాంబ మరియు మన ఆచార్యుల వారు.

మీరు స్పృహ కోల్పోయిన వెంటనే, నేను మీ పట్ల చాలా బాధపడ్డాను మరియు స్వామి వారి గురించి ఆలోచించాను, ప్రార్థించినాను. వారు మనపై తమ ఆశీర్వాదాలను కురిపించారు అని అన్నది అతని భార్య. మరుసటి రోజు అతనిని పరీక్షించడానికి వచ్చిన ప్రముఖ వైద్యులు అతని ఆరోగ్య స్థితిలో వచ్చిన అకస్మాత్తు మార్పుకు ఆశ్చర్యపోయారు.

అతను పూర్తిగా కోలుకొని జీవించాడు మరో ఎనిమిది సంవత్సరాలు.

శ్రీ గురో పాహిమాం...పరమ దయాళో పాహిమాం...శృంగేరి జగద్గురో పాహిమాం...శ్రీ భారతీతీర్థ పాహిమాం.. శ్రీ విధుశేఖర భారతీ పాహిమాం....దాసోహం శృంగగిరి నాథ. సర్వం శ్రీ గురు చరణారవిందార్పణమస్తు.

Our mail ID : info@voiceofjagadguru.com

## దివ్యమైన అపూర్వ  పిల్లల కథలు - Stories of Divine Children - నచికేతుడు



యమధర్మరాజు యమలోకానికి తిరిగి వచ్చిన తరువాత, నచికేతుడు తన గుమ్మం వద్ద మూడు రోజులుగా తన కోసం వేచి చూస్తున్నాడని తెలుసుకున్నాడు. బాలుడు ఇంతకాలం వేచి ఉండాల్సి వచ్చినందుకు ఆయన బాధపడినప్పటికీ, యముడు సంతోషించాడు. నచికేతుడితో ఇలా అన్నాడు, “ప్రియమైన బిడ్డ, నిన్ను మూడు రోజులు వేచి ఉంచవలసి వచ్చింది. పొరపాటున అలాంటి పరిస్థితిని కలిగించినందుకు నేను చాలా విచారిస్తున్నాను. దైవం పై ప్రేమ కలిగిన ఓ యువ బ్రాహ్మణ బాలుడా, నేను నీకు మూడు వరాలు ఇస్తాను. వెంటనే వాటిని కోరుకో!" నచికేతుడు వినయంగా ఇలా అన్నాడు, "ఓ ప్రభూ! మొదటిగా, నేను నా తండ్రి యొక్క క్షేమం కోరుకుంటున్నాను. నేను తిరిగి భూ లోకానికి వచ్చినప్పుడు ఆయన నన్ను ఆప్యాయంగా స్వీకరించాలి". నచికేతుడు ఈ వరం అడగడానికి కారణం, ప్రపంచానికి నచికేతుడు అప్పటికే చనిపోయాడు. యమధర్మరాజు మొదటి వరం ప్రసాదించాడు. ఇప్పుడు నచికేతుడు రెండవ వరం అడిగాడు, "ఓ ప్రభూ! దుఃఖం, వృద్ధాప్యం లేదా మరణం లేని స్వర్గానికి ఎలా చేరుకోవాలో నేను తెలుసుకోవాలనుకుంటున్నాను. దయచేసి నన్ను మీ శిష్యునిగా అంగీకరించి నా కోరికను నెరవేర్చండి." యమధర్మరాజు చిన్న వయస్సులోనే నచికేతుడు ఇంత జ్ఞానవంతమైన ప్రశ్న అడిగినందుకు చాలా సంతోషించాడు. యమధర్మరాజు నచికేతుడికి సత్యాన్ని తెలుసుకోవాలనే బలమైన సంకల్పాన్ని చూసి, అతడిని తన శిష్యునిగా అంగీకరించి నచికేతుడికి సమాధానం చెప్పడం ప్రారంభించాడు. చివరికి యమధర్మరాజు ఇలా అన్నాడు, "ప్రియమైన బిడ్డ! నీ తెలివితేటలు, బుద్ధి మరియు ఈ చిన్న వయస్సులో నేర్చుకోవాలనే కోరికకు నేను సంతోషించాను. నీ మూడవ వరం కోరుకో".

""" నచికేతుడు ఇలా అడిగాడు, “స్వామీ! మరణించిన తరువాత మనిషికి ఏమి జరుగుతుందో దయచేసి చెప్పండి? అతను చనిపోయినప్పుడు, కొందరు 'అతను ఉంటూనే ఉంటాడు' అంటారు; మరి కొందరు 'అతను ఇకపై ఉండడు' అంటారు. మీ నుండి సత్యాన్ని తెలుసుకోవాలని నేను కోరుకుంటున్నాను." నచికేతుడు అలాంటి వరం కోరుకుంటాడని యమధర్మరాజు ఎప్పుడూ ఊహించలేదు. ఏడేళ్లు కూడా నిండని బాలుడు "పరమాత్మ" గురించి తెలుసుకోవాలని కోరుకోవడం చూసి ఆయన దిగ్భ్రాంతి చెందాడు మరియు ఆశ్చర్యపోయాడు. అదే సమయంలో, యమధర్మరాజు మొదట బాలుడి మానసిక స్వచ్ఛతను మరియు పరిణతిని పరీక్షించాలని కోరుకున్నాడు. కాబట్టి యమధర్మరాజు

విషయం మార్చి, "నాయనా! ఈ విషయాలలో దేవతలకు కూడా సందేహాలు ఉన్నాయి. కాబట్టి బదులుగా ఏదైనా అడుగు, ఎందుకంటే ఈ విషయం అర్థం చేసుకోవడానికి చాలా కష్టం." అని అన్నారు. నచికేతుడు బదులిస్తూ, "ఓ స్వామీ! ఈ సత్యం గురించి నాకు బోధించడానికి మీ కంటే ఈ ప్రపంచంలో ఎవరూ లేరు, ఎందుకంటే దేవతలకు కూడా దీని గురించి సందేహాలు ఉన్నాయి. దయచేసి నన్ను అనుగ్రహించండి." అన్నాడు. యమధర్మరాజు మరోసారి నచికేతుడికి  లౌకిక బహుమతులు ఇచ్చి పరీక్షించాడు. దీర్ఘాయువు, అందం, సంపద, యవ్వనం మరియు విలాసాలు అన్నీ తాత్కాలికమైనవని నచికేతుడు ఎత్తి చూపాడు. అతను స్థిరంగా ఉండి, తాను పరమ సత్యమైన జ్ఞానం గురించి మాత్రమే తెలుసుకోవాలనుకుంటున్నానని చెప్పాడు. యమధర్మరాజు నచికేతుడితో సంతోషించి, "నాయనా! నచికేతా! నీవు నిజంగా అదృష్టవంతుడివి మరియు శాశ్వతమైన ఆనందానికి దారితీసే మార్గాన్ని ఎంచుకున్నావు. వివేకం గలవారు మాత్రమే చివరికి మోక్షానికి దారితీసే మార్గాన్ని ఎన్నుకుంటారు." అన్నారు. యమధర్మరాజు ఇలా ఉపదేశించాడు, "నేను ఇప్పుడు చెప్పేది జాగ్రత్తగా విను. ఆత్మ మరియు అనాత్మ విచక్షణ మోక్షానికి దారి తీస్తుంది. శరీరం, మనస్సు మరియు అది కాని వాటన్నిటి నుండి ఆత్మను వేరు చేయి. ఇది నిన్ను పరమాత్మను తెలుసుకునేలా చేస్తుంది". మరియు  యమధర్మరాజు మాయ (భ్రాంతి) మరియు అవిద్య (అజ్ఞానం) గురించి బోధించాడు మరియు ఆత్మను తెలుసుకునే మార్గాన్ని చూపించాడు. గురువుగా యమధర్మరాజు తన శిష్యుడైన నచికేతుడికి చేసిన ఈ ఉపదేశ ఘట్టం ప్రధాన ఉపనిషత్తులలో ఒకటైన కఠోపనిషత్తులో వర్ణించబడింది. (తెలుగు అనువాదము - శ్రీ భాస్కరానంద నాథ)

## THE MAHIMA OF SANDHYAVANDANAM - సంధ్యావందనము యొక్క మహిమ-3

గత సంచికలలో సంధ్యా సమయాల గురించి, మరియు ప్రస్తుత తరం ప్రజలకు వచ్చే సందేహాల గురించి మనం చూశాము. మన జగద్గురువులు శ్రీ శ్రీ శ్రీ అభినవ విద్యా తీర్థుల వారు సంధ్య యొక్క అర్థం తెలుసుకోవడం యొక్క ప్రాముఖ్యతను గురించి మరియు అర్థం తెలియని కారణంగా సంధ్య చేయకుండా ఉంటే ఏమి జరుగుతుందో అనే దాని గురించి ఒక అందమైన రీతిలో వివరించారు.



విప్రో వృక్షస్తస్య మూలం చ సంధ్య వేదః శాఖా ధర్మకర్మాణి పత్రం . తస్మాన్మూలం యత్నతో రక్షణీయం ఛిన్నే మూలే నైవ శాఖా న పత్రం .. (చాణక్యనీతి 10.13)

బ్రాహ్మణుడిని చెట్టుతో పోల్చినప్పుడు, సంధ్య అతనికి మూలం. వేదాలు కొమ్మలు. అతని ధార్మిక కార్యకలాపాలు కొమ్మలలోని ఆకులతో పోల్చబడతాయి. కాబట్టి ప్రతి ఒక్కరూ మూలాన్ని రక్షించడం విధి. మూలం నాశనమైతే కొమ్మలు లేదా ఆకులు ఉండవు.

సంధ్య యొక్క అర్థం సరిగ్గా తెలియని కారణంగా మరియు నిర్దేశించిన సమయం దాటితే, సంధ్య చేయకుండా ఉంటే శ్రేయస్సు పొందలేము. సంధ్య అనేది నిత్య కర్మ కాబట్టి అర్థం తెలియకపోయినా, ఒక రోజులో నిర్దేశించిన సమయం తప్పిపోయినా ప్రతిరోజూ చేయాలి.

(Jagadguru His Holiness Sri Abhinava Vidyatirta Mahaswamiji & Jagadguru His Holiness Sri Bharathi Tirtha Mahaswamiji)

మనం రోజూ చేస్తే ఫలితం వస్తుంది. మనం సంధ్య చేయకపోతే, మన పూర్వ జన్మల పుణ్య కర్మల కారణంగా బ్రాహ్మణుడిగా మనకు లభించిన అరుదైన జన్మ నిష్ఫలమవుతుంది.

సంధ్యావందనం వల్ల కలిగే ప్రయోజనాలను మనం పొందాలంటే, దాని అర్థాన్ని సరైన మార్గంలో తెలుసుకోవడానికి మన ప్రయత్నాలు మనం పెట్టాలి. సంస్కృతం మనకు తెలియని భాష అని సాకులు చెప్పకూడదు. బ్రహ్మ సూత్ర భాష్యంలో జగద్గురు శ్రీ ఆది శంకర భగవత్పాదుల వారు వేదాలు జ్ఞాన సముద్రం వంటివి, వాటి లోతును మనం కనుగొనలేము అని అన్నారు. 'వేదాలు అన్నీ తెలుస్తాయి మరియు దీపం వలె ప్రకాశవంతమైన మార్గాన్ని చూపిస్తాయి' అని శ్రీ ఆది శంకరులు వేదాలను ప్రశంసిస్తున్నారు.

ప్రదీపవత్సర్వార్థావద్యోతినః సర్వజ్ఞకల్పస్య....(బ్రహ్మసూత్రభాష్య 1.1.3) March-2016/VOJ

| Editorial Board | | |
|---|---|---|
| Sri P A Murali | Hon' Advisor | Administrator & CEO, Sri Sringeri Mutt & It's Properties, Sringerī |
| Sri S N Krishnamurthy | Hon' Editor | Sri Sringeri Mutt, Sringeri |
| Sri Tangirala Shiva Kumara Sharma | Hon' Editor | Sri Sringeri Mutt, Sringeri |
| B. Vijaya Anand<br>————————————<br>B Srimathi Veeramani | Web Director<br>——————<br>Web Asst.Director & Chief Editor | Coimbatore<br>————————————<br>Tirunelveli |
| K M Kasiviswanathan | Hon' Editor | Tirunelveli |
| Sri Bhaskarananda Natha | Writer/Translator | Nellore |


Our mail ID : info@voiceofjagadguru.com